క్లుప్తంగా

ప్రశాంతంగా ఐ సెట్ పరీక్ష

పెడన: మండల పరిధిలోని శ్రీవాసవి ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం జరిగిన ఐ–సెట్(ఇంటిగ్రేడ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్) పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బీఆర్ఎస్ రెడ్డి తెలిపారు. ఎంబీఏ, ఎంసీఏ చదువుకోవడానికి సంబంధించిన ఈ ప్రవేశ పరీక్ష ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు జరిగింది. పరీక్షకు 190 మందికి గాను 181 మంది హాజరయ్యారని, 9 మంది ఆబ్సెంట్ అయ్యారని తెలిపారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగిన పరీక్షకు 190 మందికి గాను 177 మంది హాజరయ్యారని, 13 మంది ఆబ్సెంట్ అయ్యారన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు మద్దతు



గూడూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఆకులమన్నాడు ముస్లింలు వైఎస్సార్ సీపీకి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. గూడూరు మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఫైజుల్ రహ్మాన్ (మున్నా) ఆధ్వర్యంలో స్థానిక జెండా సెంటరులో ఒకే వేదిక మీదకు వచ్చిన ముస్లింలు 4 శాతం ముస్లిం రిజర్వేషన్ పరిరక్షణ, ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వల్లే సాధ్యమని ముక్త కంఠంతో నినదించారు. బీజేపీతో జతకట్టిన చంద్రబాబుకు ఓటేస్తే రిజర్వేషన్లు ఎత్తివేసే ప్రమాదం ఉందని కుండబద్దలు కొట్టారు. ముస్లింలు అంతా ఏకతాటిపై ఫ్యాను గుర్తుకు ఓటేసి వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

సంక్షేమ పాలనకు మద్దతు ఇవ్వాలి



రామానగరం(చల్లపల్లి): నిరుపేదలు తమకు సంక్షేమ పథకాలు అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తనయుడు సింహాద్రి వికాస్ అన్నారు. సోమవారం సాయంత్రం చల్లపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీ రామానగరంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ రెండు ఓట్లు సీలింగ్ ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు, ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఉరుసు ఉత్సవం

గూడూరు: గూడూరులోని హజ్రత్ నిర్గన్ షా ఔలియా దర్గా ఉరుసు ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలలో భాగంగా మొదటి రోజైన సోమవారం రాత్రి దర్గా నుంచి సందల్ (గంధోత్సవం) నిర్వహించారు. దర్గా నుంచి బాబా ప్రతీకగా ఆకుపచ్చని జెండా, గుర్రాన్ని ఊరేగించారు. మేళతాళాల మధ్య పురవీధుల్లో సందల్ ఊరేగింపు సందర్భంగా యువకులు నిర్వహించిన కర్రసాము అలరించింది. మతసామర్యానికి ప్రతీకగా భావించే ఉత్సవాలలో ముస్లింలతో పాటుగా పెద్ద ఎత్తున హిందువులు, క్రైస్తవులు కూడా పాల్గొని బాబాకు తమ మొక్కుబడులు సమర్పించారు.

చాదర్ సమర్పించిన ఉప్పాల..

ఉరుసు ఉత్సవాలకు హాజరైన వైఎస్సార్ సీపీ పెడన ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రాము దర్గాలో చాదర్ సమర్పించారు. పార్టీ నాయకులతో కలిసి దర్గాకు వచ్చిన రాము ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గాలో మొక్కుబడులు సమర్పించారు. ఎంపీపీ సంగా మధుసూదనరావు, జెడ్పీటీసీ సభ్యుడు వేములసురేష్ రంగబాబు, కేడీసీసీబీ డైరెక్టర్ మోటేపల్లి రత్నారావు, పార్టీ అధ్యక్షుడు పర్లం పెద బాబు, యూసుఫ్ ఖాన్, ఆకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పథకాలు అమలు జగనన్నతోనే సాధ్యం

కోడూరు: సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నే గెలవాలని వైఎస్సార్ సీపీ శ్రేణులు గ్రామాల్లో విస్తృత ప్రచారం చేస్తున్నారు. సోమవారం మండలంలోని నక్కవానిదారి, ఉల్లిపాలెం గ్రామాల్లో పార్టీ నేతలు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి, ఎమ్మెల్యేగా సింహాద్రి రమేష్‌బాబు, ఎంపీగా సింహాద్రి చంద్రశేఖరరావును గెలిపించాలన్నారు. కరపత్రాలు పంపిణీ చేసి, ప్రతి ఇంటి వద్ద ఐదేళ్ల నుంచి ప్రజలకు అందిస్తున్న పథకాలను వివరించారు. అమ్మఒడి, చేయూత, రైతు భరోసా, ఆసరా, కాపునేస్తం, విద్యాదీవెన పథకాలు అందించాలంటే వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తేనే సాధ్యమని నేతలు అన్నారు. జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకటసత్యన్నారాయణ, పార్టీ మండల కన్వీనర్ పరిశె మాధవరావు, ఎంపీటీసీలు బడే గంగాధరరావు, తిమ్మన నాంచారయ్య, దాసరి వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ చైర్‌పర్సన్లు చిట్టిప్రోలు బ్రహ్మారావు, కటకం కుటుంబరావు, కోట పద్మావతి వరప్రసాద్, బడే సూర్యన్నారాయణ, అప్పికట్ల చలపతి, దాసరి నాగత్రాసు, చిట్టిప్రోలు విజయ భాస్కరరావు పాల్గొన్నారు.

జనసంద్రం











మచిలీపట్నంటౌన్/కోనేరు సెంటర్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం సాయంత్రం కృష్ణా జిల్లా మచిలీపట్నంకు వచ్చారు. స్థానిక రాజావారి సెంటర్‌లో నిర్వహించిన బహిరంగ సభకు వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది తరలి వచ్చారు. జగన్ అభిమానులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఎండను సైతం లెక్క చేయకుండా సభాప్రాంగణం వద్దకు చేరుకున్నారు. సభాప్రాంగణం నుంచి కోనేరు సెంటర్ వరకు రోడ్డుకు రెండువైపులా జనం కిటకిటలాడారు. తమ అభిమాన నేత వైఎస్ జగన్‌ను చూసేందుకు మేడలు, మిద్దెలు ఎక్కారు. అభిమానులతో మచిలీపట్నం జనసంద్రమైంది. సంక్షేమసారథి జగన్ తమప్రాంతానికి రావడంతో జనం సంబరపడ్డారు. జగన్ రాకతో వాతావరణం చల్లబడిందని ప్రజలు చెప్పుకున్నారు.



మాజీ కౌన్సిలర్, జనసేన నాయకులు కోసూరు నాంచారయ్యకు కండువా కప్పి వైఎస్సార్సీపీలోకి ఆహ్వానిస్తున్న సీఎం జగన్

ఐదువేల ఎకరాలకు సాగు నీరందించాం

ఘంటసాల: అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి ఉన్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని అవనిగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు అన్నారు. సోమవారం ఘంటసాల మండలంలో సింహాద్రి రమేష్ బాబు మేం సిద్ధం రోడ్డు షో నిర్వహించారు. శ్రీకాకుళంలో గ్రామంలోని శ్రీకాకుళేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సింహాద్రి పూజలు నిర్వహించి భారీ బైక్ ర్యాలీ నడుమ రోడ్డు షో ప్రారంభించారు. శ్రీకాకుళం నుంచి తెలుగురావుపాలెం, పాపవినాశనం, గోగినేనిపాలెం, చినకళ్లేపల్లి, వేము లపల్లి, చిట్టూర్పు, కొడాలి, తాడేపల్లి, కొత్తపల్లి, తాడేపల్లి, ఘంటసాలపాలెం, ఘంటసాల, చిలకలపూడి, వి.రుద్రవరం, మల్లంపల్లి, రోడ్డు షోలో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల వ్యవసాయ విభాగం ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు, సింహాద్రి వికాస్, కడవకొల్లు చరణ్, వేమూరి వెంకట్రావు, జెడ్పీటీసీ తుమ్మల మురళీ, ఇతర నేతలు పాల్గొనగా ఆయా



ఘంటసాల మండలంలో మేం సిద్ధం రోడ్డు షోలో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు

గ్రామాల్లో మహిళలు హారతులు ఇచ్చారు. ఎమ్మెల్యే రమేష్ బాబు మాట్లాడుతూ దాలిపర్రులో రెండు లిఫ్ట్ ఇరిగేషన్ల కొరకు సుమారు రూ.10 కోట్లతో టీడీపీ హాయంలో అంచనాలు వేసి వదిలేయగా, వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చిలకలపూడిలో సాగునీటి సమస్య పరిష్కరించడంతో పాటు దాలిపర్రు గుండేరుపై రెండు లిఫ్ట్ ఇరిగేషన్‌లను కేవలం రూ.60 లక్షలతో ఏర్పాటు చేసి ఐదు గ్రామాల్లోని ఐదు వేల ఎకరాలకు సాగునీరందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. మరొక్కసారి ఎమ్మెల్యేగా రమేష్ బాబు అనే నాకు, ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావులకు సీలింగ్ ఫ్యాన్ గుర్తుపై మీ అమూల్యమైన రెండు ఓట్లు వేసి గెలిపించి జగనన్నను సీఎంగా ఆశీర్వాదించాలని కోరారు. వైస్ ఎంపీపీలు కుంపటి నాగేంద్ర, మాడెం నాగరాజు, వేమూరి ప్రవీణ్, కుంపటి శరత్ బాబు, దిరిశం పిచ్చేశ్వరరావు, మూల్పూరి వెంకయ్య, నేతలు అవిర్నేని ప్రపూర్ణచంద్, పడమట వీరకుమార్, సిద్దినేని రాము, రావూరి వాసు, తిరుమలశెట్టి సీతారాంబాబు, చిట్టూరి రమేష్, దాసరి కుటుంబరావు, దేవినేని విజయ్ కుమార్, ఆకురాతి భాస్కరరావు, మస్తాన్ వలి, నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో 100 కుటుంబాలు చేరిక

పెదకళ్లేపల్లి(మోపిదేవి): జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అవనిగడ్డ వచ్చి వెళ్లిన రెండో రోజునే ఆ పార్టీ నుంచి భారీ వలసలు జరిగాయి. జగనన్నపై ఆత్మ విశ్వాసంతోనే వైఎస్సార్ సీపీలో చేరుతున్నారని కృష్ణా, గుంటూరు జిల్లాల రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు తెలిపారు. మండల పరిధిలోని పెదకళ్లేపల్లి, పెదప్రోలు గ్రామాల్లో సుమారు 100 కుంటుంబాలకు పైగా వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయాలు విశ్వసించి మ్యానిఫెస్టోను నమ్మి వైఎస్సార్ సీపీలో చేరిన ప్రతి ఒక్కరికీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడుతున్న మన ఎమ్మెల్యే రమేష్‌బాబుకు, మచిలీపట్నం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావుకు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ సర్పంచ్ పురిటిగడ్డ రాజబాబు, టీడీపీ నాయకులు నెరుసు శివరామకృష్ణ, అరజా వెంకట చలపతిరావు ఆధ్వర్యంలో 40 కుటుంబాలు, పెదప్రోలులో పీఏసీఎస్ చైర్ పర్సన్ ఆది రాంబాబు ఆధ్వర్యంలో 50 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరారు. అంతకు ముందు కె.కొత్తపాలెం నుంచి 15 కుటుంబాల



వైఎస్సార్ సీపీలోకి చేరిన టీడీపీ నాయకులకు కండువాకప్పి ఆహ్వానిస్తున్న నరసింహారావు

వారు వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు గెలిపించుకుని జగనన్నకు కానుక గా అందిస్తామని ప్రతినబూనారు. గరికిపాటి వెంకటేశ్వరావు, ఇంకొల్లు శేషగిరిరావు, సింహాద్రి శివాజీ, చెన్నకేశవుల నాని, జన్యావుల రామ మోహనరావు, మండవ పవన్‌కుమార్, చోడాబత్తిన పూర్ణచంద్రరావు, రాజులపాటి నాగేశ్వరరావు, యడ్లపల్లి రాజా, నేలంపాటి సాంబయ్య, చిలుమూరు రాంబాబు, నెరుసు సరోజనీ, బోగాది ముసలయ్య, మేకల వెంకటేశ్వరావు, గండు వెంకటేశ్వరావు, గండు నరసింహారావు, నర్రా శివరామకృష్ణ, ఆకుల నాని, నడకుదుటి రవీంద్ర, గండు భీమయ్య, గండు దుర్గారావు, అరజా వెంకట సుబ్బారావు, పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం

ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక

పెడన: ఆర్యవైశ్యులకు అండగా నిలుస్తామని, మమ్మల్ని ఆదరించి ఆశీర్వదించాలని ఉమ్మడి కృష్ణా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అన్నారు. ఆదివారం రాత్రి ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ వాణిజ్య విభాగం అధ్యక్షుడు మాత వెంకటసుబ్బారావు ఆధ్వర్యంలో స్థానిక శ్రీవాసవి ప్రార్థన మందిరంలో నిర్వహించిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతమైందని అధ్యక్షత వహించిన అఖిలభారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు డాక్టర్ కొల్లూరి (సత్యనారాయణ) చిన్నా సోమవారం తెలిపారు. ఈ సమావేశంలో కిరాణా వ్యాపారులపై ఎస్ఈబీ అధికారుల వేధింపులు ఎక్కువయ్యాయని, నిషేధం లేని బెల్లం అమ్ముతున్న వ్యాపారులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, సంఘ నాయకులు చైర్‌పర్సన్ దృష్టికి తీసుకువచ్చారు. హారిక మాట్లాడుతూ మీ సమస్యలన్నీ రాసి ఇస్తే సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో పెడన నియోజకవర్గం నుంచి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉప్పాల రమేష్(రాము), ఎంపీగా సింహాద్రి చంద్రశేఖరరావు లకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వచనాలు ఇవ్వాలని కోరారు. కటకం ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ సేవా కార్యక్రమాల కమిటీ చైర్మన్ మామిడి వెంకట వరప్రసాద్, కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం లీగల్ సెల్ చైర్మన్ కొల్లా చంద్రశేఖర్, వైద్య శిబిర ములకమిటీ చైర్మన్ ఆత్మకూరి సురేష్ కుమార్, వర్తక వాణిజ్య మండలి వైస్ చైర్మన్ చిలకల శ్రీనివాస్



ఆర్యవైశ్య సంఘ నాయకులతో జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక

గుప్త,కృష్ణాజిల్లా ఆర్యవైశ్య యువజన వి భాగం ఉపాధ్యక్షుడు చిలకల బాలాజీ, పట్టణ క్లాత్ అండ్ రెడీమేడ్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టూరి పశుపతి నాథ్ బాబు, వర్తక వాణిజ్య మండలి ప్రధాన కార్యదర్శి కొల్లిపర శ్రీనివాసరావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కే టి మురళీకృష్ణ, కోశాధికారి తాడేపల్లి కృష్ణ ప్రసాద్, ప్రముఖ వ్యాపార వేత్తగార్లపాటి జగన్ పాల్గొన్నారు.

బంటుమిల్లి: ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు చేర్చడంలో పలు రాష్ట్రాలకు ఆదర్శ ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గుర్తింపు పొందారని జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అన్నారు. సోమవారం ఆముదాలపల్లిలో ప్రజాదీవెన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ టీడీపీ నాయకులు చేసిన కుట్ర కారణంగా రెండు నెలలుగా వృద్ధులు, వికలాంగులు బ్యాంకుల వద్ద, సచివాలయాల వద్ద పడిగాపులు పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీపీ వి.చినబాబు, జెడ్పీటీసీ ఎం.వెంకటరమణ, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరు టి.శ్రీనివాసరావు, ఏఎంసి వైస్‌చైర్మన్ పి.బాబూరావు, వైస్ ఎంపీపీ ఓ.చిన్నారిబాబు, పి.శివ, నాయకులు బి.గాంధీ, పి.రామకృష్ణ, కె.నాగేశ్వరరావు, స్థానిక సెంటర్లోని డాక్టరు బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

వైఎస్సార్‌సీపీ విజయాన్ని కాంక్షిస్తూ మొక్కు



గణపేశ్వరం(నాగాయలంక): వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా గద్దెనెక్కాలని, అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థి సింహాద్రి రమేష్‌బాబు, బందరు ఎంపీ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖరరావు ఘనవిజయం సాధించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు గణపేశ్వరం దుర్గమ్మకు మొక్కుకున్నారు.వైఎస్సార్ సీపీ రైతు నేత, డీసీ మాజీ చైర్మన్ బీసాబత్తుని ప్రసాద్ నాగాయలంక నుంచి తొమ్మిది కిలోమీటర్ల దూరంలోని గణపేశ్వరం గ్రామానికి కాలినడకన వెళ్లి మొక్కుకున్నారు. గుడికి చేరాక ప్రసాద్, ఆయన సతీమణి శ్రీలక్ష్మి ఆలయ అర్చకుడు పోతుకూచి సత్యనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో పూజలు జరిపారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా భావించే వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో ప్రతులను దుర్గమ్మ మూల విరాట్ పాదాల చెంత ఉంచి కుంకుమ పూజ చేయించారు. తొలుత కాలినడక కార్యక్రమాన్ని మండల పార్టీ రైతు విభాగం అధ్యక్షుడు భీమా బాబూరావు, బర్రంకు పీఏసీఎస్ అధ్యక్షుడు తోట సాయిబాబు ప్రారంభించారు. ఎదురుమొండి ఎంపీటీసీ సభ్యుడు మోకా నాగప్రసాద్, మండల బీసీ సెల్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెన్ను రంగారావు, తాసంకి వేణు, రేమాల నాగరాజు పాల్గొన్నారు.

బ్రాహ్మణుల సంక్షేమానికి సీఎం జగన్ కృషి

ఎమ్మెల్యేలు పేర్ని నాని, మల్లాది విష్ణు

మచిలీపట్నం టౌన్: బ్రాహ్మణుల సంక్షేమానికి సీఎం జగన్ ఎంతగానో కృషి చేశారని ఎమ్మెల్యేలు పేర్ని నాని, మల్లాది విష్ణు అన్నారు. నగరంలోని జిల్లా కోర్టు సమీపంలోని వైష్ణవి ఫంక్షన్ హాలులో ఆదివారం రాత్రి మచిలీపట్నం నియోజకవర్గ బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు పాలనలో ఎన్నో హిందూ దేవాలయాలను కూల్చివేశారని, జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ఈ ఆలయాలను పునర్నించారన్నారు. పూజారులకు ప్రతి నెలా గౌరవ వేతనం ఇచ్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతోందన్నారు. బందరులో జీర్ణావస్థలో ఉన్న ఆలయాలను పునర్నించేందుకు తన భార్య జయసుధ, తాను ఆర్థిక సాయంతో ప్రభుత్వ నిధులతో కృషి చేశానని పేర్ని నాని అన్నారు. రూ.10 వేల కంటే ఆదాయం తక్కువ ఉన్న పూజారులకు ఆర్థిక సాయం అందించేందుకు తాను, తన భార్య కృషి చేస్తున్నామన్నారు. జిల్లా పరిషత్ సెంటర్‌లో



బ్రాహ్మణులను సత్కరిస్తున్న ఎమ్మెల్యేలు పేర్ని నాని, మల్లాది విష్ణు

పట్టాభి సీతారామయ్య విగ్రహం ఏర్పాటునకు అన్ని అనుమతులు తీసుకొచ్చి ఏర్పాటు చేయించింది తానేనన్నారు. పట్టాభి సీతారామయ్య నివాసం ఎవరి అదీనంతో ఉందో.. ఆరోపణలు చేసే వారు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఆంధ్రాబ్యాంక్‌కు స్థలం కేటాయిస్తూ జీవో ఇచ్చింది సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని గుర్తు చేశారు. పలువురు పూజారులను ఘనంగా సత్కరించారు. ఇంజినీర్ ఆర్వీఎస్ మురళీధర్, ఘనాపాటి విష్ణుబట్ల సూర్యనారాయణశర్మ, అర్చకుల ప్రతినిధి సుధీర్‌బాబు, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ సుదీర్, బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు పాండు తదితరులు పాల్గొన్నారు.

మూడో రోజు ఓటు వేసిన 316 మంది

పోస్టల్ బ్యాలెంట్‌కు మరో రెండు రోజులు అవకాశం

పెడన: పెడన నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా మూడో రోజు సోమవారం 316 మంది సద్వినియోగం చేసుకున్నట్లు పెడన ఎన్నికల అధికారి పి.వెంకటరమణ తెలిపారు. పోలీస్, మెడికల్, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వారితో పాటు ఇతర విభాగాలకు చెందిన వారు మొత్తం 392 మందికి గాను 316 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని పేర్కొన్నారు. మొదటి రోజు 4న పీవోలు, ఏపీవోలు 212 మంది, రెండో రోజు ఓపీవోలు 600 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారన్నారు. ఇంకా ఎవరైనా ఉంటే వారు 7వ తేదీ మంగళవారం, 8వ తేదీ బుధవారాలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు కూడా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవచ్చన్నారు. పెడన మండలం వాసవి ఇంజినీరింగ్ కళాశాలలోనే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయాల్సి ఉంటుందన్నారు. గతంలో తహసీల్దారు కార్యాలయంలోని ఈఆర్వో కార్యాలయం అని పేర్కొవడం జరిగిందని, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాల్సిన వారు ఎక్కువ మంది ఉండటంతో వాసవి ఇంజినీరింగ్ కళాశాలలోనే కౌంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటేయవచ్చని తెలిపారు.

జగనన్నను మరోసారి సీఎంగా చూడాలి



మోపిదేవిలంక(మోపిదేవి): ప్రతి ఒక్కరూ మళ్లీ సీఎంగా జగనన్నను చూడాలని ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని మచిలీ పట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు అన్నారు. మోపిదేవిలంక, నాగాయితిప్ప గ్రామాల్లో సోమవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు, జగనన్న ఇచ్చిన మేనిఫెస్టో హామీలను వివరించారు. ప్రతి పేద వాడి అభ్యున్నతిని కాంక్షిస్తూ వారి కుటుంబాలే తన కుటుంబంగా భావించి నవరత్నాలతో పరిపాలన అందించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని మరోసారి సీఎంగా చేయాలని కోరారు. అవనిగడ్డ నియోజకవర్గం ఎమ్మెల్యేగా సింహాద్రి రమేష్‌బాబుకు, తనకు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. స్థానిక లక్ష్మీతిరుపతమ్మ తల్లికి, నూకాలమ్మ అమ్మవారు, పోతురాజు ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. ఎమ్మెల్యే రమేష్‌బాబు కుమార్తె డాక్టర్ నిశ్చల, జయప్రద, రమ్య, రాయుడు, అన్వేష్, మండల పార్టీ కన్వీనర్ గరికిపాటి వెంకటేశ్వరావు, మోపిదేవిలంక గ్రామ సర్పంచ్ మోర్ల జ్యోత్స్న, మోర్ల శ్రీనివాసరావు, రాజులపాటి నాగేశ్వరావు, గరికిపాటి గోవిందరాజులు పాల్గొన్నారు.

అవనిగడ్డలో ఇంటింటి ప్రచారం

ఎమ్మెల్యే సింహాద్రి కుటుంబీకులు ప్రచారం

అవనిగడ్డ: స్థానిక పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు సతీమణి కెపెన్ లక్ష్మి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, సర్పంచ్ గౌరుముచ్చు ఉమా 9వ వార్డులో, ఆయన కుమార్తె ఉజ్వల, మేనల్లుడు డాక్టర్ గంగాధర్‌నాయుడు, ఎంపీపీ తుంగల సుమతీదేవి, ఎంపీటీసీ తోట గణేష్, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ బాషా, ఎస్సీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలుకుర్తి రమేష్, పార్టీ మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, ఐటీ వింగ్ ఇంచార్జి దోవారి పూర్ణసాగర్ 3వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మేనిఫెస్టో ప్రతులను అందజేసి అవనిగడ్డకు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు, మచిలీపట్నం పార్లమెంట్‌కు డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావుని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

పెడన నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాము

కృత్తివెన్ను: ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మీ అమూల్యమైన రెండు ఓట్లును ఫ్యాను గుర్తుపై వేసి జగనన్న పాలనను మరో మారు స్వాగతించాలని పెడన నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రమేష్ (రాము) అన్నారు. సోమవారం మండలంలోని కృత్తివెన్ను, యండపల్లి, మునిపెడ, నీలిపూడి, చెరుకుమిల్లి, చినపాండ్రాక, ఇంతేరు పంచాయతీలలో విజయీభవ యాత్రను నిర్వహించారు. మహిళలు హారతులతో ఘనస్వాగతం పలికారు. రాము మాట్లాడుతూ తనకు ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ప్రతి గడపకు మరింత సంక్షేమం అందాలంటే తప్పకుండా జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని దానికోసం మీరంతా ఫ్యాను గుర్తుపై ఓటేయ్యాలని కోరారు. ఆర్టీసీ కృష్ణాజోనల్



కృత్తివెన్ను విజయీభవ యాత్రలో అభివాదం చేస్తున్న ఉప్పాల రాము

చైర్మన్ పి.మహేష్, ఎంపీపీ గరుడప్రసాద్, జెడ్పీటీసీ రత్నకుమారి, ఏఎంసీ చైర్మన్ గంగాధర్, పార్టీ మండల కన్వీనర్ వెంకట్రాజు, స్కిల్‌డెవలప్‌మెంట్ డైరెక్టర్ భూపతిరాజు, మహిళా కన్వీనర్ ఝాన్సి, ఎస్సీసెల్ కన్వీనర్ జాన్‌రత్నం, సర్పంచ్‌లు ప్రభుప్రసాద్, సతీష్, కృపావేణి, బాయమ్మ, మోకమ్మ, ఎంపీటీసీ విజయకుమారి, వడ్డికాసులు, మాజీ ఎంపీపీ విశ్వేశ్వరరావు, రమేష్, చిన్నా, వెంకటరత్నం, నాగులు తదితరులు పాల్గొన్నారు.